నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో...

న్యూదిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ 27 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
★ అసిస్టెంట్ రిజిస్ట్రార్: 01 ★ సెక్షన్ ఆఫీసర్: 01 ★ వర్క్‌షాప్ సూపరింటెండెంట్: 01 ★ టెక్నికల్ అసిస్టెంట్(మోడల్స్): 01 ★ టెక్నికల్ అసిస్టెంట్: 01 ★ పర్సనల్ అసిస్టెంట్: 06 ★ హిందీ ట్రాన్స్‌లేటర్: 01 ★ అసిస్టెంట్: 02 ★ స్టెనోగ్రాఫర్: 01 ★ ఎస్టేట్ సూపర్‌వైజర్: 01 ★ జూనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్: 03 ★ డ్రైవర్: 01 ★ ప్లంబర్: 01 ★ ఎలక్ట్రీషియన్: 03 ★ కార్పెంటర్: 01 ★ జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 01 ★ మెకానిక్: 01
అర్హతలు: పదో తరగతి, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఐటీఐ.
ఎంపిక: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, మహిళా అభ్యర్థులకు మినహాయింపు).
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'డిప్యూటీ రిజిస్ట్రార్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, 4, బ్లాక్-బి, ఇంద్రప్రస్థ ఎస్టేట్, న్యూదిల్లీ' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తులకు చివరి తేదీ: 27.02.2023.
వెబ్‌సైట్: http://www.spa.ac.in/Home.aspx?ReturnUrl=%2f

ప్రవేశాలు

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాలు

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ 2023-25 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమా ప్రోగ్రాంలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫారెస్ట్రీ మేనేజ్‌మెంట్ (పీజీడీఎఫ్ఎం)
2. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ సస్టెయినబిలిటీ మేనేజ్‌మెంట్ (పీజీడీఎస్ఎం)
అర్హత: కనీసం 50% మార్కులతో ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమానం. క్యాట్ 2022/ గ్జాట్ 2023/ మ్యాట్ 2022/ మ్యాట్(ఫిబ్రవరి) 2023/ సీమ్యాట్ 2022 అర్హత.
ఎంపిక: జాతీయ అర్హత పరీక్ష స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1000 (ఎస్సీ/ఎస్టీలకు రూ.500).
దరఖాస్తులకు చివరి తేదీ: 28-02-2023.
వెబ్‌సైట్: https://iifm.ac.in/academicnprogrammes/

ఆర్‌జీఐపీటీలో ఎంబీఏ ప్రోగ్రాం

అమేథీలోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ 2023 విద్యా సంవత్సరానికి ఎంబీఏ ప్రోగ్రాంలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. ఎంబీఏ 2. ఎంబీఏ (బిజినెస్ ఎనలిటిక్స్)
అర్హత: బ్యాచిలర్ డిగ్రీ. కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్-2022)/ జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్-2023/ సీమ్యాట్-2023/ జీమ్యాట్-2022/ 2023/ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్-2023) స్కోరు.
దరఖాస్తు రుసుము: రూ.400 (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.200).
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 03.04.2023.
ఇంటర్వ్యూ తేదీలు (ఆన్‌లైన్): 2023 ఏప్రిల్ 11, 12.
ఫలితాల ప్రకటన: 14-04-2023.
వెబ్‌సైట్: https://rgipt.ac.in/en/page/mba-admission

మనూలో పీహెచ్‌డీ పార్ట్‌టైమ్ ప్రోగ్రాం

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) స్పాన్సర్డ్ సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడ్‌లో పార్ట్‌టైమ్ డాక్టోరల్ ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 99
విభాగాలు: కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, సైన్స్, టెక్నాలజీ, ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, డెక్కన్ స్టడీస్.
అర్హత: సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీతోపాటు మూడేళ్ల అనుభవం.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 17.02.2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 06.03.2023.
రాత పరీక్ష ఫలితాలు: 15.03.2023.
వెబ్‌సైట్: https://manuu.edu.in/

పదితో తపాలా ఉద్యోగం!

పదో తరగతి విద్యార్హతతో తపాలా విభాగంలో సేవలందించే అవకాశం వచ్చింది. గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ప్రకటన వెలువడింది. దేశవ్యాప్తంగా 40,889 పోస్టులు భర్తీ చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 2480, తెలంగాణలో 1266 ఖాళీలు ఉన్నాయి. నియామక పరీక్ష ఉండదు. పదో తరగతి మార్కుల మెరిట్‌తో ఉద్యోగంలోకి తీసుకుంటారు!

● గ్రామీణ డాక్ సేవక్ పోస్టుల నియామకాలు ● ఏపీలో 2480, తెలంగాణలో 1266 ఖాళీలు

తాజా ప్రకటన ద్వారా నియమితులైనవారు.. బ్రాంచ్ పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వర్తించవచ్చు. పోస్టును బట్టి రూ.పదివేల నుంచి రూ.పన్నెండు వేల ప్రారంభ వేతనం పొందవచ్చు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఈ పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగైదు గంటలు పనిచేస్తే సరిపోతుంది. ఈ వ్యవధి ప్రకారం చేసిన పనికి గాను బ్రాంచ్ పోస్టు మాస్టర్(బీపీఎం)కు రూ.12వేలు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్‌లకు రూ.పదివేలు చెల్లిస్తారు. వీటితో పాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ఏబీపీఎం/ డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు. ఆ సేవల విలువ ప్రకారం ఇన్సెంటివ్ చెల్లిస్తారు. వీరు రోజువారీ విధులు నిర్వర్తించడానికి ల్యాప్‌టాప్/ కంప్యూటర్/స్మార్ట్‌ఫోన్ లాంటివి పోస్టల్ శాఖ సమకూరుస్తుంది. సంబంధిత కార్యాలయానికి అందుబాటులో నివాసం ఉండాలి. సైకిల్ తొక్కడం రావాలి.

బ్రాంచ్ పోస్టు మాస్టర్ (బీపీఎం)

వీరు బ్రాంచి కార్యకలాపాలు పర్యవేక్షించాలి. పోస్టల్ విధులతోపాటు ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు వ్యవహారాలూ చూసుకోవాలి. రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ లావాదేవీలు, రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగేలా, ఉత్తరాలు పంపిణీ జరిగేలా పర్యవేక్షించాలి. పోస్టల్‌కు సంబంధించిన మార్కెటింగ్ వ్యవహారాలూ చక్కబెట్టాలి. బృందనాయకుడిగా సంబంధిత బ్రాంచిని నడిపించాలి. పోస్టల్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం)

ఈ విధులు నిర్వర్తించేవాళ్లు స్టాంపులు/స్టేషనరీ అమ్మకం, ఉత్తరాల పంపిణీ, ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంకుకు సంబంధించిన డిపాజిట్లు, పేమెంట్లు, పోస్టల్‌కు సంబంధించిన ఇతర వ్యవహారాలు చక్కబెట్టాలి. బ్రాంచ్ పోస్టు మాస్టర్ చెప్పిన పనులు పూర్తిచేయాలి. తపాలా పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలి.

డాక్ సేవక్

వీరు ముఖ్యంగా ఉత్తరాలు పంపిణీ చేయాలి. స్టాంపులు/ స్టేషనరీ అమ్మకాల బాధ్యత వీరిదే. బీపీఎం, ఏబీపీఎం సూచించిన పనులు పూర్తి చేయాలి. రైల్వే మెయిల్ సర్వీస్, పోస్టల్ పేమెంట్ బ్యాంకు వ్యవహారాలూ చక్కబెట్టాలి.

ఎంపిక

అభ్యర్థులు పదో తరగతిలో సాధించిన మార్కుల మెరిట్‌తో నియామకాలుంటాయి. ప్రకటలో ఖాళీలు ఉన్న బ్రాంచీలు, ఏ హోదాలో ఖాళీ ఉంది, రిజర్వ్‌డ్/ అన్ రిజర్వ్‌డ్ వివరాలు పేర్కొన్నారు. వాటిని అభ్యర్థులు పరిశీలించి, తమ ప్రాధాన్యం ప్రకారం ఆప్షన్లు ఇవ్వాలి. మొదటి ప్రాధాన్యం ఇస్తోన్నదానికి ఆప్షన్-1 తర్వాత దానికి ఆప్షన్-2...ఇలా నింపాలి. అవకాశాన్ని బట్టి వీటిలో ఏదో ఒకచోట పోస్టింగ్ కేటాయిస్తారు. ఎంపికైనవారికి సమాచారం ఎస్ఎంఎస్/ఈమెయిల్/పోస్టు ద్వారా అందుతుంది.

అర్హత: పదో తరగతి ఉత్తీర్ణత. ఇందులో మ్యాథ్స్, ఇంగ్లిష్, స్థానిక భాష ఉండటం తప్పనిసరి.
(అంటే ఏపీ, తెలంగాణలకు చెందినవారు తెలుగు సబ్జెక్టు పదో తరగతి వరకు చదివివుండాలి).
వయసు: ఫిబ్రవరి 16, 2023 నాటికి 18-40 ఏళ్ల మధ్యలో ఉండాలి. (ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు వర్తిస్తుంది).
ఫీజు: మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, ఎస్సీ, ఎస్టీలు చెల్లించ నవసరం లేదు. మిగిలిన అభ్యర్థులు రూ.వంద చెల్లించాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: https://indiapostgdsonline.cept.gov.in/

బీటెక్ పట్టా.. సబ్ లెఫ్టినెంట్ హోదా!

ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు విద్యార్థులు ఉచితంగా బీటెక్ చదువుకుని, నేవీలో సబ్ లెఫ్టినెంట్ హోదాతో ఉద్యోగం చేసుకునే అవకాశం వచ్చింది. 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీం ప్రకటన వెలువడింది. జేఈఈ మెయిన్స్ ర్యాంక్, ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలతో నియామకాలు చేపడతారు. ఈ అవకాశం వచ్చినవారికి ఇంజినీరింగ్ విద్యతో పాటు పుస్తకాలు, వసతి, భోజనం అన్నీ ఉచితంగానే దక్కుతాయి. చదువు, శిక్షణ పూర్తయిన వెంటనే విధుల్లోకి తీసుకుంటారు. మొదటి నెల నుంచే లక్ష రూపాయలు వేతనం పొందవచ్చు.

నేవీలో 10+2 క్యాడెట్ ఎంట్రీ

ఎంపీసీ గ్రూపుతో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న వారు నేవీ 10+2 కేడెట్ ఎంట్రీ స్కీంకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే జేఈఈ మెయిన్‌లో ర్యాంకు తప్పనిసరి. అందులో సాధించిన ర్యాంకుతో మెరిట్ ప్రకారం వచ్చిన దరఖాస్తులను మదింపు చేస్తారు. ఖాళీలకు అనుగుణంగా కొంతమందిని ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తారు. వీరికి సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ)... బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, విశాఖపట్నంల్లో ఎక్కడైనా మార్చి నుంచి ఏప్రిల్ లోపు ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. మొత్తం 5 రోజుల పాటు ఇవి రెండు దశల్లో కొనసాగుతాయి.

తొలిరోజు స్టేజ్-1 పరీక్షలో భాగంగా ఇంటెలిజెన్స్ టెస్టు, పిక్చర్ పెర్సెప్షన్ టెస్టు, గ్రూప్ డిస్కషన్ ఉంటాయి. ఇందులో అర్హత సాధించినవారికే మిగిలిన 4 రోజుల పాటు స్టేజ్-2 ఇంటర్వ్యూలు చేపడతారు. దీనిలో భాగంగా సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలు, మౌఖిక పరీక్ష నిర్వహిస్తారు. వీటిలో విజయవంతమైనవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులోనూ నిలిచినవారిని తుది నియామకాలకు పరిగణనలోకి తీసుకుంటారు. ఎస్ఎస్‌బీలో సాధించిన మెరిట్ ప్రకారం అర్హులకు అవకాశం కల్పిస్తారు.

చేరిన కోర్సును అనుసరించి వీరికి ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ లేదా ఎడ్యుకేషన్ బ్రాంచ్ కేటాయిస్తారు. వీరికి లెవెల్ 10 మూలవేతనం అంటే రూ.56,100 అందుతుంది. మిలటరీ సర్వీస్ పే కింద రూ.15,500 చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. ఈ సమయంలో అన్నీ కలిపి గరిష్ఠంగా రూ.లక్ష వరకు వేతనరూపంలో అందుకోవచ్చు. దీంతోపాటు పిల్లల చదువులకు ప్రోత్సాహకాలు, కుటుంబానికి ఆరోగ్య బీమా, ప్రయాణ ఛార్జీల్లో రాయితీలు, తక్కువ ధరకు క్యాంటీన్ సామగ్రి, తక్కువ వడ్డీకి గృహ, వాహన రుణాలు.. మొదలైన ప్రోత్సాహాలెన్నో పొందవచ్చు. 60 వార్షిక సెలవులు, 20 సాధారణ సెలవులు లభిస్తాయి.

శిక్షణ ఇలా..

ఎంపికైనవారికి శిక్షణ తరగతులు జూన్ 2023 నుంచి ప్రారంభమవుతాయి. అభ్యర్థులు ఇంటర్వ్యూలో సాధించిన మార్కులు, ఖాళీలకు అనుగుణంగా ఇండియన్ నేవల్ అకాడెమీ, ఎజిమాళ (కేరళ)లో బీటెక్ అప్లైడ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ లేదా మెకానికల్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కోర్సుల్లోకి తీసుకుంటారు. చదువుతోపాటు వసతి, భోజనం, పుస్తకాలు...అన్నీ ఉచితంగా అందిస్తారు. విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్నవారికి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)-న్యూదిల్లీ ఇంజినీరింగ్ డిగ్రీని ప్రదానం చేస్తుంది. అనంతరం వీరిని సబ్ లెఫ్టినెంట్ హోదాతో నేవీలో విధుల్లోకి చేరతారు.

గమనించండి

ఖాళీలు: మొత్తం 35. (30 ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ బ్రాంచ్‌లో, 5 ఎడ్యుకేషన్ బ్రాంచ్‌లో).
విద్యార్హత: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్‌ల్లో 70 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. వీటితోపాటు అభ్యర్థులు జేఈఈ మెయిన్-2022లో అర్హత సాధించాలి. అవివాహిత పురుషులు మాత్రమే అర్హులు. ఎత్తు కనీసం 157 సెం.మీ. ఉండాలి. అలాగే ఎత్తుకు తగ్గ బరువు తప్పనిసరి.
వయసు: జనవరి 2, 2004 - జులై 1, 2006 మధ్య జన్మించినవారు అర్హులు
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 12
వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in

తీర గస్తీ దళంలో చేరతారా?

భారతీయ తీర గస్తీ దళం (ఇండియన్ కోస్ట్ గార్డ్) తాజాగా అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) / డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయులకు ఇది సమాన హోదా. ఎంపికైనవాళ్లు నేరుగా గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్ పోస్టు సొంతం చేసుకోవచ్చు. ఆకర్షణీయ వేతనం అందుకోవచ్చు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టుల ద్వారా నియామకాలు చేపడతారు.

అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల ప్రకటన

అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులకు ఆప్టిట్యూడ్ టెస్టు ఆబ్జెక్టివ్ తరహాలో ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. ప్రశ్నపత్రానికి 400 మార్కులు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు చొప్పున మొత్తం వంద ప్రశ్నలు అడుగుతారు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. జనరల్ డ్యూటీ, సీపీఎల్ విభాగాలకు దరఖాస్తు చేసుకున్నవారికి.. ఇంగ్లిష్, రీజనింగ్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్ అండ్ మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ ఒక్కో సబ్జెక్టులోనూ 25 చొప్పున ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. ఇంజినీరింగ్ పోస్టులకు పైన పేర్కొన్న ఒక్కో విభాగం నుంచి 10 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. సంబంధిత ఇంజినీరింగ్ బ్రాంచీ నుంచి 60 ప్రశ్నలు వస్తాయి.

ఇందులో అర్హత సాధించినవారికి స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా కంప్యూటరైజ్డ్ కాగ్నిటివ్ బ్యాటరీ టెస్టు(సీసీబీటీ), పిక్చర్ పెర్సెప్షన్ అండ్ డిస్కషన్ టెస్టు (పీపీఅండ్‌డీటీ) ఉంటాయి. సీసీబీటీ ఆంగ్ల మాధ్యమంలో, ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. పీపీఅండ్ డీటీ కోసం ఆంగ్లం/ హిందీలో మాట్లాడాలి. స్టేజ్-2 అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి స్టేజ్-3 నిర్వహిస్తారు. ఇందులో సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ టాస్క్, ఇంటర్వ్యూ ఉంటాయి. స్టేజ్-3లోనూ మెరిస్తే స్టేజ్-4లో భాగంగా మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో నిలిచినవారికి స్టేజ్-5లో భాగంగా స్టేజ్-1, 3ల్లో సాధించిన మార్కుల ప్రకారం మెరిట్ లిస్టు తయారు చేసి, ఖాళీలకు అనుగుణంగా అర్హులను శిక్షణకు తీసుకుంటారు. ఉద్యోగానికి ఎంపికైనవారి వివరాలు కోస్టు గార్డు వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

విద్యార్హత, వయసు

పోస్టు: అసిస్టెంట్ కమాండెంట్లు (గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్)
1) జనరల్ డ్యూటీ (పురుషులు)
అర్హత: కనీసం 60శాతం అగ్రిగేట్ మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. ఇంటర్మీడియట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. **వయసు:** అభ్యర్థులు 01.07.1998 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి.
2) కమర్షియల్ పైలట్ ఎంట్రీ (పురుషులు/మహిళలు)
అర్హత: మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతోపాటు కమర్షియల్ పైలట్ లైసెన్స్ ఉండాలి.
వయసు: 01.07.1998 - 30.06.2004 మధ్య జన్మించి ఉండాలి.
3) టెక్నికల్ పురుషులు (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్)
అర్హత: కనీసం 60శాతం అగ్రిగేట్ మార్కులతో నిర్దేశిత బ్రాంచీల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత. అలాగే ఇంటర్ ఎంపీసీ లేదా డిప్లొమాలోనూ 55 శాతం మార్కులు ఉండాలి.
వయసు: 01.07.1998 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి.
4) లా (పురుషులు, మహిళలు)
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణత.
వయసు: 01.07.1994 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి.

ఈ అన్ని పోస్టులకూ ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
ఎత్తు: కమర్షియల్ పైలట్ ఎంట్రీకి 162.5 సెం.మీ. మిగిలిన విభాగాలకు 157 సెం.మీ. ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి. ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.
మొత్తం ఖాళీలు: 71 (జనరల్ డ్యూటీ/ కమర్షియల్ పైలట్ లైసెన్స్ 50, ఇంజినీరింగ్ 20, లా 1)
ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల వరకు.
పరీక్ష ఫీజు: రూ.250. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.
పరీక్షలు: స్టేజ్-1 మార్చిలో స్టేజ్-2 మే-జూన్‌లో, స్టేజ్-3 జూన్-సెప్టెంబరు, స్టేజ్-4, 5 డిసెంబరులో.
వెబ్‌సైట్: www.joinindian-coastguard.gov.in

ఉద్యోగంలో...

వీరికి ఐఎన్ఏ, ఎజిమాళలో జనవరి 2024 నుంచి శిక్షణ మొదలవుతుంది. దాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నవారిని అసిస్టెంట్ కమాండెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ సమయంలో రూ.56,100 మూలవేతనం చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. అన్నీ కలిపి ప్రారంభం నుంచే రూ.లక్షకుపైగా జీతం అందుకోవచ్చు. తక్కువ వ్యవధిలోనే డెప్యూటీ కమాండెంట్, కమాండెంట్ హోదాలు పొందవచ్చు. భారత సముద్ర తీరాన్ని వీరు పర్యవేక్షిస్తారు. విధుల్లో భాగంగా వీరు.. తీరం వెంబడి శత్రువుల రాకను సమర్థంగా అడ్డుకుంటారు. ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారులకు సహాయపడతారు. కింది స్థాయి ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తారు.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: సపోర్ట్ అండ్ కేర్ హ్యూమానిటీ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.500- రూ.2000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/26e361

మార్కెటింగ్ టెక్నలాగ్
సంస్థ: ట్రైలుక్స్ని టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, ఈమెయిల్ మార్కెటింగ్, మెషీన్ లెర్నింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f2857e

బ్యాక్‌ఎండ్ డెవలప్‌మెంట్
సంస్థ: లష్‌మై ఇన్వెస్టేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-7,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: ఎక్స్‌ప్రెస్.జేఎస్, నోడ్.జేఎస్, ఎస్‌క్యూఎల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/741adb

ఆపరేషన్స్
సంస్థ: వైటీవ్యూస్ డిజిటల్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.3,000-8,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/89a776

వర్చువల్ వాలెంటీరింగ్
సంస్థ: ఇన్‌ఎమిగోస్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.1,000-4,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/87b051

ఆటోమేషన్ (పైతాన్)
సంస్థ: 11మంత్రాస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: పైతాన్, షెల్ స్క్రిప్టింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3dea0d

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
సంస్థ: నెట్ జీరో థింక్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: అల్గారిథమ్స్, ఫైనాన్షియల్ మోడలింగ్, మేథమెటిక్స్, పైతాన్, రిసెర్చ్ అండ్ ఎనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f72eb4

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: ట్రుగో
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: 10.02.2023
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/22be7d